
# వ్యక్తిత్వం

పార్థు



"అందం, తెలివితేటలు సమపాళ్ళలో ఉన్న ఆడవాళ్ళు అరుదోయ్! నిజంగా నువ్వు అదృష్టవంతుడివి"—అంటూ బాస్ ప్రశంసల వర్షం కురిపించే సరికి ఉక్కిరిబిక్కిరయ్యాడు తపస్వి.

మూడేళ్ళుగా చూస్తున్నాడు. ఏనాడూ మెచ్చుకుని ఎరగడు. అలాంటిది ఆఫీస్ స్టాఫ్ అందరి ముందు తనని—తన భార్యని ఆకాశానికెత్తేస్తున్నాడు.

నాలుగు గజాల దూరంలో ఉంది లయ. అందరూ ఆమెవైపు ఆసక్తిగా చూస్తున్నారు. కొంచెం గర్వంగా అనిపించింది తపస్వికి. పరిశీలనగా ఆమెవంక చూశాడు.

లేత గులాబీరంగు చీరలో మెరిసిపోతోంది. ఆమె కట్టుకున్న చీర శరీరపు రంగుతో పోటీపడుతోంది. పెదాలు విడివడని నవ్వుతో మొహంలో ఏ భావం కనిపించకుండా జాగ్రత్తపడుతున్నట్లు



## మంగళసూత్రాలు

ఏమిటిరా! ఆ అమ్మాయి మాటి మాటికి పైట సర్దుకుంటోంది? అడిగాడు వినయ్ తన ఫ్రెండ్‌ని.
ఏముందిరా! మంగళసూత్రాలు ఎవరైనా చూస్తారేమోనని జాగర్తపడుతోంది. అని చెప్పాడు ఫ్రెండ్.

అనిపించింది.

వారి పెళ్ళయి వారంరోజులైంది. ఈ కొద్దిరోజుల పరిచయంలోనే ఆమె అతనికి అద్భుతమైన వ్యక్తిగా తోచింది. గలగలా మాట్లాడే స్వభావం కాదు ఆమెది. ప్రతి చిన్న విషయాన్ని లోతుగా ఆలోచించదు. సూటిగా సమాధానం చెప్పడం ఆమె తత్వం అని అతనికి అర్థమైంది. మాటల్లో గెలవటం కష్టమేమో అనిపించిన సందర్భాలు చాలాసార్లు ఎదురయ్యాయి.

పార్టీకి తీసుకొచ్చిన దగ్గర్నుంచి గమనిస్తున్నాడు. ఆమె ఎవరితోనూ ప్రత్యేకంగా మాట్లాడలేదు. అలాగని బిగుసుకుపోయినట్లు కనిపించడం లేదు. అందరి మధ్యకి చొరవగా దూసుకుపోతోంది. హోస్ట్ కాబట్టి తనకెలాగూ తప్పటం లేదు.

తపస్వి ఆలోచనల్నించి బయటపడేసరికి లయ గలగలా మాట్లాడుతోంది. బాస్ ఆమెవంక మెచ్చుకోలుగా చూస్తున్నాడు. టాపిక్ మార్కెటింగ్ గురించి సాగుతోంది.

"సాధారణంగా మహిళల్ని దృష్టిలో పెట్టుకుని ప్రొడక్ట్ మార్కెట్ చేస్తారు. అలాకాకుండా టోటల్‌గా హ్యూమన్ ఎమోషన్స్‌ని టాకిల్ చేసే విధంగా ఉంటే —ఏదైనా ఫెయిల్ కావడం అంటూ ఉండదు" ఎక్కువ ఇంగ్లీషు పదాలు ఉపయోగిస్తూ లయ చెప్పుకుపోతోంది.

..."అంటే... మరేంలేదు. మధ్యతరగతి మనోభావాలపైన ప్రధానంగా దృష్టి పెట్టాలి. పత్రికల్లోను, టివిల్లోనూ ప్రచారం చేసేటప్పుడు ఆకర్షణీయమైన నినాదాలు ప్రవేశపెట్టాలి. ఒకసారి వింటే గుర్తుండిపోవాలి. అప్పుడు 'లిప్ పబ్లిసిటీ' ద్వారా ప్రచారం దానికదే దూసుకుపోతుంది..." —

బాస్ అర్థంకానట్లు మొహం పెట్టాడు. "మరింత వివరంగా చెప్పగలరా..." అన్నాడు.

"చాలా కాలం క్రితం వచ్చిన... 'నేను హార్లిక్స్ తాగను... తింటాను...' అన్నయాడ్... పెళ్ళిలో తన కూతురికి తండ్రి టైటాన్ వాచ్ ప్రెజెంట్ చెయ్యటాన్ని చూపే యాడ్... మహిళల మనోభావాలకు రూపాలెన్నో... అందులో విమల్ ఒకటి... అన్న యాడ్... ఒనిడా యాడ్... చిన్న పాప రస్నా యాడ్... వీటన్నింటిలోనూ జాగ్రత్తగా గమనిస్తే ఒక విషయం స్పష్టమవుతుంది. ఈ పదాలు మన నాలుకమీద నాట్యం చేస్తాయి. ఒకసారి వినగానే అనేకసార్లు మనసులో మెదలుతాయి" —అని లయ చెప్పుకుపోతుంటే బాస్ ప్రశంసాపూర్వకంగా చప్పట్లు చరిచాడు. మిగతా వాళ్ళందరూ ఆయనకి సహకరించటంతో ఒక్కసారిగా వాతావరణం ఆహ్లాదంగా మారింది.

"మీరు ఎం.బి.ఎ.నా? లేకపోతే మార్కెటింగ్ మేనేజ్‌మెంటులో డిప్లమో ఏమైనా చేశారా?" మళ్ళీ ప్రశ్న సంధించాడు బాస్.

"నో సర్! ఐయామ్ జస్ట్ బి.కామ్." అంది లయ సీరియస్‌గా. అంతలోనే... "జస్ట్ ఫార్టీ పర్సెంట్" అంది నవ్వుతూ.

ఆ రూమ్‌లో 50 మందికి పైగా ఉన్నా పట్టనట్లు —లయనే గుచ్చిగుచ్చి బాస్ ప్రశ్నలు వేయటం —తపస్వికి ఎందుకో ఇబ్బందిగా అనిపించింది. చుట్టూ ఉన్న వాళ్ళంతా తమవంకే చూస్తున్నారు. అలాగని బాస్‌ని మాట్లాడకుండా చేసే ధైర్యం లేదు అతనికి. ఇంతలోనే 'డిన్నర్ రెడీ' —అంటూ హోటల్ మేనేజర్ నుంచి పిలుపు రావటంతో ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నాడు.

అందరూ లోపలికి నడిచారు.

లయ దూరంగా ఆడవాళ్ళ మధ్య సర్దుకుంది. బాస్ నుంచి తప్పించుకోవాలన్న అతని కోరిక మాత్రం నెరవేరలేదు. సరిగ్గా తపస్వికి ఎడమవైపు కూర్చున్నాడు. అతను కూర్చున్నవైపు నుంచి ఆమె స్పష్టంగా కనపడుతోంది.

"మిస్టర్ తపస్వీ! మీ మిసెస్ చేత పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయించకూడదూ"— ఓ ముద్ద నోట్లో పెట్టుకుంటూ అడిగాడు బాస్. ఏం జవాబు చెప్పాలో తెలియక పొడిగా నవ్వాడు. అక్కడితో బాస్ మాట్లాడకుండా ఊరుకుంటాడన్న అతని అంచనా తప్పయింది. "ఇంతకీ ఆమెకి కంప్యూటర్‌తో టచ్ ఏమైనా ఉందా? ఎటలీస్ట్ టైప్, షార్ట్ హేండ్ అన్నా..."

తపస్వికి ఒళ్ళు మండింది. 'కొత్తగా పెళ్ళి చేసుకున్నావు. పార్టీ ఇమ్మని కొలీగ్స్ అంతా ఒత్తిడిచేస్తే బుద్ధితక్కువై ఒప్పుకున్నాను. ఈ బాస్ గాడి వాలకం చూస్తుంటే లయకి ఏ పి.ఎ. ఉద్యోగమో కట్టిపెట్టి 24 గంటలూ ఎదురుగా కూర్చోపెట్టుకునేటట్లున్నాడు. కొత్తగా ప్రారంభించబోయే ప్రొడక్ట్ గురించో —ఆఫీసు విషయాలు గురించో —ఇవేమీ కాకపోతే పిచ్చాపాటీ కబుర్లో చెప్పవలసిందిపోయి —ఏమిటీ వీడికి నా పెళ్ళాం ధ్యాస' కసిగా తిట్టుకున్నాడు.

అక్కడ్నుంచి పారిపోవాలన్న కోరికను బలవంతంగా ఆపుకున్నాడు. లయ ఎవరితోనో మాట్లాడుతోంది. పక్కనున్న వాళ్లు గలగలా నవ్వుతున్నారు.

ఎప్పుడో మూడు నెలలకోసారి పార్టీలకు తను హాజరవుతూంటాడు. బ్యాచిలర్‌గా వాటిని బాగా ఎంజాయ్ చేసేవాడు కూడా. అలాంటిది మొట్టమొదటిసారిగా అతనికి ఈ వాతావరణం భరించరానిదిగా మారసాగింది.

అందరి కళ్ళు లయపైనే. ఆమె సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా మారుతోంది. తననెవరూ పట్టించుకోవటం లేదు. ఒక్కసారి ఆ ఆలోచన రాగానే ఇక ఉండ బుద్ధి కాలేదు అతనికి.

భోజనాలు ముగించుకుని ఒక్కొక్కరే లెక్చర్ హాలులోకి వస్తున్నారు. కొత్త జంటకు శుభాకాంక్షలు చెప్పి వీడ్కోలు తీసుకుంటున్నారు. లయ, తపస్వి వాళ్ళకి కృతజ్ఞతలు చెబుతున్నారు. బాస్ వెళ్ళేముందు తనింటికి విందుకు రావలసిందిగా ప్రత్యేకంగా అహ్వానించాడు.

బలవంతంగా ముఖానికి నవ్వు పులుముకుని 'సరే'నన్నాడు తపస్వి. అందరూ కదిలారు.

ఇంటికి వచ్చి గంట గడిచినా అతని మనసు కుదుటపడలేదు. కిటికీలోంచి వెన్నెల బెడ్‌రూమ్‌లో పడుతోంది. అతని గుండె మండుతోంది చెప్పలేనన్ని ఆలోచనలతో.

'లయ! ఎంత అందమైన పేరు... అందానికి తగ్గ తెలివితేటలు...' ఎవరినైనా ఆకట్టుకోగల మాట తీరు... బాస్ చెప్పినట్లు తాను అదృష్టవంతుడే.'

పెళ్ళయిన తర్వాత తొలిసారి వాళ్ళిద్దరి మధ్య సాగిన సంభాషణ గుర్తుకొచ్చింది.

'మీ చిన్ననాటి సంగతులు ఏమైనా చెప్పండి' — లయ అడగగానే అతనికి ఏం బదులు చెప్పాలో అర్థంకాలేదు. చెప్పుకోదగిన విశేషాలేమీ కనిపించలేదు. అతనికి పెద్దగా స్నేహితులెవరూ లేరు. అన్ని తరగతుల్లోనూ ఫస్ట్‌క్లాస్‌లో పాసవుతూ వచ్చాడు. డిగ్రీ పూర్తి కాగానే ఉద్యోగంలో చేరాడు. చేస్తున్న ఉద్యోగంలో అంచలంచెలుగా పైకి వెళ్ళాలన్న తాపత్రయం తప్ప పెద్దగా ఆశయాలు లేవు.

## కాలు జారిందండీ...

తేపతేపకి బాత్రూంకి వెళుతున్న కూతుర్ని చూసి ఏమండీ! మన అమ్మాయి కాలుజారిందండీ! అంది భార్య భర్తతో.
జారితే జారింది గానీ నోరు మాత్రం జారొద్దని చెప్పు అన్నాడు భర్త.

అదేమాట చెప్పాడు. లయ నవ్వుతూ: 'రాముడు మంచి బాలుడు టైప్ అన్న మాట...' అంది. ఆమె మాట తీరులో అతనికి వ్యంగ్యం ధ్వనించింది. అదేం పట్టనట్లు —'మరి నీ గురించి చెప్పు' అనడిగాడు.

'కాలేజీలో చదువుతున్నప్పట్నుంచి పుస్తకాలంటే పిచ్చి... పనికొచ్చేది పనికిరానిది అన్న తేడా లేకుండా చదివేదాన్ని. డిగ్రీ పరీక్షలయిపోయాయి. మామయ్య వాళ్లింటికి వెళదామనుకుంటుండగా అమ్మ చెప్పింది పెళ్లి వాళ్లొస్తున్నారు. గబగబ తెములు' అంటూ హడావిడిగా ముస్తాబు చేసింది...'

లయ చెబుతుంటే ఉత్సాహంగా వినసాగాడు తపస్వి. అందులోనూ తన గురించి కావటంతో మరింత ఆసక్తి ప్రదర్శించాడు.

'ఏదో ప్రయివేటు కంపెనీలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ అని చెప్పారు. సంపాదన బానే ఉంది. బుద్ధిమంతుడు. కాబోయే పెళ్లాం కోసం ఇప్పట్నుంచి సామాన్లు అన్నీ సిద్ధం చేసుకుంటున్నాడు' అని చెప్పేసరికి —'మహా జాగ్రత్తపరుడ్ని చేసుకుంటున్నాను' అని సంబరపడ్డాను. అయితే వచ్చిన చిక్కల్లా 'మీ పేరుతోనే' అంటూ కొంటెగా నవ్వింది. 'తపస్వి' అన్న పేరు పెట్టిన తన తల్లిదండ్రుల మీద ఆ క్షణాన తపస్వికి కోపమొచ్చింది.

అతను ఉడుక్కుంటున్న విషయం ఆమెకు అర్థమైంది. మరింత దగ్గరగా జరుగుతూ... 'ఏడాదికి రెండు ప్రమోషన్లు కొట్టటమే ధ్యేయమా! పెళ్లాన్ని చూసుకునేదేమైనా ఉందా' అంటూ మాట మార్చింది. అసలు విషయం మర్చిపోయిన తపస్వి ఆమెను కౌగిలిలో బంధించాడు. ఆ తర్వాత ఇద్దరి మధ్య మాటలు బంద్ అయ్యాయి.


మరోసారి...

లయ తన కాలేజీనాటి ఆల్బమ్ తీసికొచ్చింది. ఓ ఫోటోలో ఆమె నలుగురు మగపిల్లల మధ్య నిలబడి ఉంది. ఆ ఫోటోనే గుచ్చి గుచ్చి చూస్తూ 'ఇదే సందర్భంలో' అడిగాడు ఆసక్తిగా.

'ఇంటర్‌స్కూల్ బాస్కెట్‌బాల్ పోటీలలో విన్నర్ కప్ తెచ్చుకున్నాను. అన్ని పోటీల్లోనూ ప్రైజులొచ్చిన వాళ్లతో ఈ ఫోటో తీశారు' అని సంబరంగా చెప్పింది లయ. ప్రతి ఫోటోను చూపిస్తూ వివరాలు చెబుతుంటే —తను కుంచించుకు పోతున్నట్టనిపించింది తపస్వికి.

పార్టీలో లయ సంభాషణ తీరు గుర్తుకొచ్చింది. మార్కెటింగ్ గురించి ఎంతో స్పాంటేనియస్‌గా చెప్పగలిగింది. తను ఆమెతో సరితూగగలడా?

'అందంలో ఆమెకేం తీసిపోదు. ఉద్యోగమా అంటే తను కార్పొరేట్ కంపెనీలో ఎగ్జిక్యూటివ్. ఆమె చదువుకున్నది కేవలం డిగ్రీ. అయితేనేం ఏ విషయాన్నయినా విశ్లేషించగల ఆమె ముందు తను దిగదుడుపే. ఒకసారి ఆమెని



## రోడ్లు

ఏంటండీ! రోడ్లు వేసిన సంవత్సరం కూడా ఉండటం లేదేమిటని? కాంట్రాక్టర్ దగ్గర వాపోయాడు ఒకాయన.
ప్రభుత్వాలే ఏడాది ఉండటానికే గగనమవుతోంది. ఇక రోడ్లు గురించి చెప్పేవు అన్నాడు కాంట్రాక్టరు.

చూస్తే చాలు ఎవరైనా అభిమానిస్తారు. కొంచెం సేపు మాట్లాడితే తెలివైనదని గుర్తిస్తారు. మరోసారి మాట్లాడాలని ఉబలాటపడతారు. అలాంటిది పార్టీలకు ప్రతిసారి ఆమెను తీసికెళితే... 'మైగాడ్! ఇంకేమైనా ఉందా?'...

టెలిఫోన్ మోగటంతో తపస్వి ఆలోచనలు తెగిపోయాయి.

'హలో డ్రీమ్ బాయ్!'

ఆ గొంతు ఎవరిదో గుర్తించగలిగాడు.

ఆమె బాస్ భార్య. అప్పుడప్పుడు తనతో ఫోన్‌లో సంభాషించటం మామూలే.

'ఏమిటి! ఈ మధ్య నల్లపూసయి పోయావ్...' పెళ్లయ్యాక మమ్మల్ని మరిచిపోయినట్టున్నావ్...' —నిలదీసింది.

అతను జవాబు చెప్పేందుకు ప్రయత్నిస్తుండగానే...

'నీ భార్య చాలా అందంగా ఉంటుందటగా ఇప్పుడే మా శ్రీవారు చెప్పారు. ఓసారి తీసుకురావోయ్' అంది.

ఒకప్పుడు ఆమెను ఇంటికి రమ్మని ఆహ్వానిస్తే ఎగిరి గంతేసేవాడు. ఇప్పుడు పరిస్థితి వేరు.

'లయను వెంటపెట్టుకుని వెళితే ఇంకేమైనా ఉందా? ఆ బాస్‌గాడు ఎదురుగా కూర్చోపెట్టుకుని స్తోత్రం చేస్తుంటే ఒళ్లంతా కంపరమేస్తుంది' అనుకున్నాడు తపస్వి.

'ఏమిటోయ్! మాట్లాడవు. అంటూ ఆమె అవతల వైపు నుంచి గద్దించింది.

## ప్రేమికులు

ఇద్దరు ప్రేమికులు పార్కులో కూర్చుని పిచ్చాపాటిగా మాట్లాడుకుంటున్నారు. ఇంతలో వర్షం మొదలయింది. ఇద్దరూ లేచి చెట్ల కిందకు వెళ్లారు.
వర్షంలోకి చేతుల్నిసాచి ప్రియా! ఈ వర్షాన్ని చూస్తుంటే నీకేమనిపిస్తోంది! అన్నాడు ప్రియుడు తన్మయంగా.
నేనొచ్చేటప్పుడు ఆరుబయట బట్టలు ఆరవేసి వచ్చాను. అవి తడిసి పోతాయేమో భయంగా ఉందండి ప్రియునితో ప్రేయసి.

అతనికీ మాట్లాడాలనే ఉంది. లయ విషయం తప్ప ఏదైనా. ఆ సంగతి నోరు తెరిచి చెప్పలేదు. మాట మార్చాలని 'మేడమ్! మీరెందుకు పార్టీకి రాలేదు' అనడిగాడు.

'ఒంట్లో నలతగా ఉండి...' అంది.

'అరె! ఏమిటి ప్రాబ్లమ్...?' సానుభూతి చూపుతున్నట్టుగా అడిగాడు.

'కొంచెం తలనొప్పి. పెద్దగా కంగారు పడవలసిన పనిలేదు' అని చెప్పింది ఆమె.

'పిల్లలూ ఆయనా అదేదో ఇంగ్లీషు సినిమాకెళ్లారు. కొంచెం బోరుగా అనిపించి ఫోన్ చేస్తున్నా—'

ఆమె మాట్లాడడం పూర్తి కాలేదు. అతనికి విషయం అర్థమైంది.

'ఓ పది నిముషాల్లో అక్కడుంటా' అంటూ ఫోన్ పెట్టేశాడు.

పక్క గదిలో ఉన్న లయకు ఈ సంభాషణ అంతా వినపడుతోంది. ఫోన్లో అవతల వ్యక్తి స్త్రీ అన్న విషయం కూడా ఆమెకు స్పష్టంగా అర్థమైంది.

పార్టీ నుంచి వచ్చిన దగ్గర్నుంచి భర్త అదోలా ఉండటాన్ని ఆమె గుర్తించింది. గంట సేపటిపైగా ముభావంగా ఉన్న వ్యక్తి ఫోన్ రాగానే ఒక్కసారిగా చలాకీగా మారాడంటే...

ఆమె అర్థం చేసుకోగలిగింది. డ్రెస్ చేసుకొని లోపలికి వచ్చిన తపస్వి ఆమెను చూడగానే గతుక్కుమన్నాడు. 'ఈ వేళలో ఎక్కడికెళుతున్నారు అనడిగితే ఏం సమాధానం చెప్పాలా అని ఆలోచించటం ప్రారంభించాడు.

అయితే ఆమె అడగలేదు. మౌనంగా షూస్ అందించింది. కొంచెం గిల్టీగా అనిపించినా బాస్ ఇంటికి త్వరగా వెళ్లాలన్న ఆత్రం అతన్ని నిలవనివ్వలేదు.

చకచకా అడుగులు వేసుకుంటూ బయటకు నడిచాడు. లయ అతనువెళ్లిన వైపే చూడసాగింది. ఆమె పెదవులు క్రమంగా విచ్చుకున్నాయి.

ఆ చిరునవ్వుకి అర్థం ఏమిటో బహుశా ఆమె వ్యక్తిత్వమే విడమరిచి చెప్పగలదేమో—

★